## ఏసీబీకి చిక్కిన డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్

ఆదిలాబాద్ .అమృత్ తెలంగాణ: ఆదిలాబాద్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ జిన్నంవార్ శంకర్ ఏసీబీకి చిక్కారు. మంగళవారం ఆదిలాబాద్‌లోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఓ కాంట్రాక్టర్ నుంచి రూ.50వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ (బాలికల) భవనం నిర్మాణానికి మంజూరైన రూ.2కోట్ల బిల్లు ఇచ్చేందుకు డిప్యూటీ ఎగ్జికూటీవ్ ఇంజినీర్ జిన్నంవార్ శంకర్ కాంట్రాక్టర్‌ను రూ.2 లక్షలు లంచం అడిగారు. ఆ తర్వాత బాధితుడి అభ్యర్థన మేరకు రూ.లక్ష తగ్గించాడు. ఈ క్రమంలో మొదటి దఫా రూ. 50వేలు ఇచ్చేందుకు ఒప్పుకోగా బాధితుడు ఏసీబీని ఆశ్రయించారు. మంగళవారం మైనార్టీ స్కూల్‌లో నగదు తీసుకుంటుండగా పట్టుకున్నారు. డీఈఈని అరెస్టు చేసి కరీంనగర్ ఏసీబీ కోర్టుకు తరలించారు.


# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక


## కనిష్క్ రెడ్డికి కేటీఆర్ నివాళ్లు

నాగోల్ :అమృత్ తెలంగాణ: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మాజీ కార్పొరేటర్ తీగల సుచరిత రెడ్డి కుమారుడు కనిష్క్‌రెడ్డి సంతాప సభను మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాగోల్ డివిజన్‌లోని పోచంపల్లి బలవంత్ రెడ్డి కన్వెన్షన్ హాల్లో నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరై కనిష్క్ రెడ్డి చిత్రపటానికి పూల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కనిష్క్ రెడ్డి చిన్న వయసులోనే రోడ్డు ప్రమాదంలో ప్రాణం కోల్పోవడం బాధాకరమన్నారు. ఆయనతో పాటు మాజీ మంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, పలువురు మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొని నివాళ్లర్పించారు.


సంపుటి: 01 సంచిక : 162. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ బుధవారం.12.03.2025 పేజీలు:4, వెల:రూ.1.00


# దేశానికే రోల్ మోడల్ 'కొండపర్తి విలేజ్'

ములుగు :అమృత్ తెలంగాణ: దేశానికే రోల్ మోడల్‌గా కొండపర్తి గ్రామం నిలవాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. మంగళవారం ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో గవర్నర్ పర్యటించారు. తొలుత కొమరం భీమ్, బిర్సాముండ విగ్రహాలను, పాఠశాలలో డిజిటల్ తరగతులను, అంగన్వాడీ కేంద్రాన్ని, రూ.7,84,700తో నిర్మించిన మసాలా యూనిట్, రూ.7,76,594తో కుట్టు మిషన్ యూనిట్‌ను ప్రారంభించారు. అనంతరం రిమోట్‌తో వ్యవసాయ మోటార్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గవర్నర్ మాట్లాడుతూ.. ఇది 70 గృహాలు, 285 మంది ప్రజలున్న చిన్న గ్రామమని, అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలని అన్నారు. తాను రాష్ట్రంలో ఏడు ఆదివాసీ గ్రామాలను దత్తత తీసుకున్నానని, వాటిలో ఈ గ్రామం ఒకటని, అన్ని గ్రామాలను అభివృద్ధిలో ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దటానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. అటవీ ప్రాంతంలో ఉన్న ఈ గ్రామంలో డిజిటల్ తరగతులు ప్రారంభించుకోవడం అభినందనీయమని తెలిపారు. విద్యార్థులు ఇంగ్లీషు బాగా మాట్లాడుతున్నారని తెలిపారు. స్వయం ఉపాధి యూనిట్ల ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. గుజరాత్‌లో అమూల్ ఏవిధంగా ప్రసిద్ధిగాంచిందో అదే తరహాలో కొండపర్తి గ్రామం కారం, పసుపు, మసాలా యూనిట్లకు పేరు ప్రఖ్యాతలు రావాలని ఆకాంక్షించారు. గ్రామంలో రూ.1.50కోట్లతో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించినట్టు తెలిపారు. తాను, రాష్ట్రపతి, రాష్ట్ర మంత్రి సీతక్క అందరూ ఆదివాసీ బిడ్డలమేనని చెప్పారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఈ ప్రాంత అభివృద్ధికి జిల్లా కలెక్టర్, జిల్లా యంత్రాంగం సేవలను అభినందించారు. దట్టమైన అడవిలో రవాణా సౌకర్యం కూడా లేని ఈ గ్రామాన్ని గవర్నర్ దత్తత తీసుకున్నట్టు తెలిపారు. ఈ గ్రామాన్ని బయట ప్రపంచంతో అనుసంధానం చేస్తూ ఉత్పత్తులను అందించాలని, తద్వారా మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలని అన్నారు. గ్రామానికి అనతి కాలంలోనే రహదారి సౌకర్యం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. వ్యవసాయాన్ని అభివృద్ధి చేయటానికి గవర్నర్ ఏడు బోర్లు మంజూరు చేశారని, దాంతో రెండు పంటలు పండించడానికి అవకాశం కలిగిందని అన్నారు. 40 పరిశ్రమలు, దిశా స్వచ్ఛంద



సంస్థ సహకారంతో 100 పాఠశాలలను దత్తత తీసుకున్నామని చెప్పారు. ఆదివాసీ గ్రామాల ప్రజలు ఐకమత్యంతో ఉండాలని, అప్పుడు సమైక్యతతో అభివృద్ధి సాధిస్తామని తెలిపారు. అనంతరం గవర్నర్ కార్యాలయ ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో మహిళా స్వయం సహాయక సంఘాల వ్యాపారాల నిర్వహణకు ప్రముఖ ప్రాంతంలో దుకాణాన్ని కేటాయించినట్టు తెలిపారు. ఈ ప్రాంతంలో 150 ఎకరాల్లో లాభదాయకమైన మార్కెటింగ్ కలిగిన ఆధునిక వ్యవసాయ సాగు చేపట్టేందుకు చర్యలు చేపట్టనున్నట్టు చెప్పారు. అంతకుముందు మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ శబరీష్, గ్రామస్తులు గవర్నర్‌ను ఘనంగా సన్మానించి మెమోంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ శబరిస్, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా, జిల్లా అటవీశాఖ అధికారి రాహూల్ కిషన్ జాదవ్, గవర్నర్ కార్యాలయ సంయుక్త కార్యదర్శి భవాని శంకర్, గవర్నర్ ఏడీసీ మేజర్ అమన్ కుండు, గవర్నర్ సీఎస్ఓ శ్రీనివాసరావు, గ్రంథాలయ కమిటీ చైర్మెన్ రవి చందర్, గ్రామ పెద్దలు లచ్చు పటేల్, ప్రజలు పాల్గొన్నారు.

# సహాయక చర్యల్లో రోబో టెక్నాలజీ



మహబూబ్‌నగర్ :అమృత్ తెలంగాణ: ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ప్రమాదపుటంచున రెస్క్యూ టీం సభ్యులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు. 14 కిలోమీటర్ల చివరన పైకప్పు కదులుతున్నా.. ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని కార్మికుల ఆచూకీ కోసం రాత్రింబవళ్లు పని చేస్తున్నారు. మంగళవారం ఉదయం సొరంగంలోకి రోబోను తీసుకుని రెస్క్యూ టీం వెళ్లింది. 18 రోజుల నుంచి జరుగుతున్న సహాయక చర్యల్లో ఒక కార్మికుని మృతదేహం బయటపడగా.. మరో ఏడుగురి ఆచూకీ తెలియాల్సి ఉంది. ఒకవైపు కడావర్ డాగ్స్, మరోవైపు సింగరేణీ నేవీ ఆర్మీ నిపుణులు, తాజాగా రోబోలు రంగంలోకి దిగాయి. మంగళవారానికి మరికొన్ని మృతదేహాలు లభిస్తాయన్న ఆశతో రెస్క్యూ టీమ్‌లు ప్రయత్నాలు చేస్తున్నాయి.

టీబీఎం మిషన్ ముందు 15 మీటర్లు డేంజర్ జోన్‌గా అధికారులు చెబుతున్నారు. సొరంగం కింది భాగాన తవ్వుతుంటే పైభాగం నుంచి మట్టి, నీళ్లు వస్తున్నాయి. దీంతో పైకప్పు కూలుతుందన్న భయంతో ఇప్పటికే సింగరేణిలో ఉపయోగించే సహాయక వస్తువులను తెప్పించారు. రోజుకు మూడు షిఫ్ట్‌ల్లో 110 మంది చొప్పున రెస్క్యూ టీం సభ్యులు పనిచేస్తున్నారు. మంగళవారం రోబో టెక్నాలజీతో అధికారులు సొరంగంలోకి వెళ్లారు. డి-వన్, డి-టు, డి-3 దగ్గర ఆపరేషన్ మొదలుపెట్టి డి-టు దగ్గర 8 మీటర్ల మేర మట్టిని తీశారు. ఇక్కడ కార్మికుల ఆనవాళ్లు కనిపించినట్టు తెలుస్తోంది. అయినా టీబీఎం మిషన్ ఉండటంతో దానిని గ్యాస్ కట్టర్ ద్వారా తొలగించి ముందుకు వెళ్లాల్సి ఉంది. టీబీఎం మిషన్ మట్టిలో కూరుకపోవడంతో దానిని వెలికితీయడం కష్టంగా మారిందని అధికారులు తెలిపారు.

సహాయక చర్యలపై సమీక్ష..

డిజాస్టర్ అండ్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం టన్నెల్ ఆఫీసులో సహాయక చర్యలపై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సహాయక చర్యల పురోగతిని సమీక్షించి, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. టన్నెల్ సహాయక చర్యలలో అనుసరించాల్సిన విధి విధానాలు, రోబోటిక్స్, మెకానికల్ పరికరాల వినియోగం, మట్టి తొలగింపు ప్రక్రియ, భద్రతా చర్యలపై విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మేరకు హైదరాబాద్ నుంచి అన్వి రోబోటిక్స్ సంస్థకు చెందిన బేస్డ్ కెమెరా సదుపాయం గల రోబోటిక్‌తో సంస్థ ప్రతినిధులు విజరు, అక్షరు లోకో ట్రైన్‌లో సొరంగంలోకి వెళ్లారు. కడావర్ డాగ్స్ కూడా ప్రమాద ప్రదేశానికి వెళ్లాయని తెలిపారు. ఈ సమావేశంలో జీయోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అన్వి రోబోటిక్స్, హైడ్రా అధికారులు, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీం, ర్యాట్ మైనర్స్, దక్షిణ మధ్య రైల్వే, కేరళకు చెందిన కడావర్ డాగ్స్ స్క్వాడ్ సహా సహాయక చర్యల్లో పాల్గొంటున్న అన్ని బృందాల అధికారులు పాల్గొన్నారు.

అడుగడుగునా సమస్యలే..

సొరంగంలో సహాయక చర్యలకు అడుగడుగునా సమస్యలు ఎదురవుతున్నాయి. ప్రతి రెండున్నర కిలోమీటర్లకు ఒక దగ్గర నీటిని నిల్వ చేసి బయటకు పంపించేస్తున్నారు. రెండు గంటలకు ఒకసారి విద్యుత్ అంతరాయం ఏర్పడటం వల్ల వాటర్ పంపిణీ చేయడం సమస్యగా మారింది. ముఖ్యంగా సొరంగంలో వెలుతురు లేకపోవడం కూడా కష్టంగా ఉంది.

# పాకిస్తాన్‌లో రైలు హైజాక్

ఇస్లామాబాద్:అమృత్ తెలంగాణ: పాకిస్తాన్‌లోని వాయవ్య బెలూచిస్తాన్‌లో ప్రయాణికుల రైలును మంగళవారం సాయుధ తీవ్రవాదులు హైజాక్ చేశారు. 182మందికిపైగా ప్రయాణికులను బందీలుగా చేశారు. క్వెట్టా నుంచి పెషావర్‌కు రైలు ప్రయాణిస్తుండగా, బోలన్ జిల్లాలో ఈ దాడి జరిగిందని ప్రభుత్వ ప్రతినిధి షాహిద్ రిండ్ తెలిపారు. రైలు డ్రైవర్‌నూ గాయపర్చడంతో నిర్జన ప్రదేశంలో రైలు ఆగిపోయిందని చెప్పారు. కాగా సైనిక బలగాలు సంఘటనా స్థలానికి చేరుకోగా.. ఉగ్రవాదులతో జరిగిన కాల్పుల్లో 20 మంది సైనికులు మృతి చెందినట్టు మీడియా కథనాలు వస్తున్నాయి. బందీలను విడిపించు కోవటానికి పాక్ ప్రభుత్వం ఎయిర్ స్ట్రైక్‌కు రంగం సిద్ధం చేసినట్టు అధికార వర్గాలు తెలిపాయి. అయితే రైలులో ప్రయాణికుల పరిస్థితి ఎలా వుందో వెంటనే తెలియరాలేదు. మంగళవారం ఉదయం 9గంటల ప్రాంతంలో రైలు క్వెట్టా నుంచి బయలుదేరింది. పెషావర్‌కు చేరుకోవడానికి 30 గంటలకు పైగా సమయం పడుతుంది. పాకిస్తాన్‌లో ఏండ్ల తరబడి తీవ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్న వేర్పాటువాద బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) ఈ దాడికి తమదే బాధ్యత అని ప్రకటించింది. అత్యవసర చర్యలు చేపట్టాల్సిందిగా బలూచిస్తాన్ ప్రభుత్వం స్థానిక అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఆ రైలుకు 9 బోగీలు వున్నాయని, దాదాపు 500మంది ప్రయాణికులు వుంటారని రైల్వే కంట్రోలర్ తెలిపారు. అయితే సొరంగం నెంబరు 8లో రైలును సాయుధులు ఆపేశారు. ట్రాక్‌ను పేల్చేసి.. ట్రైన్‌ను హైజాక్ చేశారు. ప్రయాణికులు, సిబ్బందితో మాట్లాడేందుకు ప్రయత్నిస్తున్నామని కంట్రోలర్ చెప్పారు. సైనిక ఆపరేషన్ ప్రారంభిస్తే బందీలందరినీ ఊచకోత కోస్తామని ముందస్తుగా బీఎల్ఏ హెచ్చరించింది. ఈ రక్తపాతానికి పూర్తిగా ప్రభుత్వం, సైన్యానిదే బాధ్యత అవుతుందని ప్రకటించింది.




మరోపక్క హోం మంత్రి మొహిసిన్ నక్వి ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. అమాయకులైన ప్రయాణికులపై దాడులు చేసిన వీరు ఎలాంటి క్షమాభిక్షకు అర్హులు కాదని విమర్శించారు. సీబీ ఆస్పత్రిలో అత్యవసర పరిస్థితిని విధించారు. అంబులెన్సులు, భద్రతా బలగాలు సంఘటనా స్థలానికి వెళుతున్నాయి. రాకెట్లు, రిమోట్ కంట్రోల్ బాంబులు ఉపయోగించి గతంలో రైలు పట్టాలను పేల్చివేసిన చరిత్ర బీఎల్ఏకు వుంది. గతేడాది కాలంలో పాకిస్తాన్‌లో తీవ్రవాద దాడుల్లో 1600మంది మరణించారని ఇస్లామాబాద్ కేంద్రంగా పని చేసే విశ్లేషక గ్రూపు పేర్కొంది.

# లిఫ్ట్‌లోకి అడుగుపెట్టగా కిందపడి పోలీస్ బెటాలియన్ కమాండెంట్ మృతి

సిరిసిల్ల : అమృత్ తెలంగాణ: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో 17వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ తోట గంగారాం(58) ప్రమాదవశాత్తు లిఫ్టులో మృతి చెందారు. నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం సిద్దులం గ్రామానికి చెందిన గంగారాం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 17వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. సోమవారం రాత్రి పట్టణంలోని ఓ అపార్టుమెంట్‌లో లిఫ్ట్ వచ్చిందనుకుని డోర్ ఓపెన్ చేసి లోపలికి అడుగుపెట్టడంతో మూడో ఫ్లోర్ నుంచి ఒకటో ఫ్లోర్‌లో ఉన్న లిఫ్ట్‌పై ఆయన పడిపోయారు. వెంటనే ఆస్పత్రికి తరలించినా.. అప్పటికే గంగారాం మృతిచెందినట్టు వైద్యులు నిర్ధారించారు. గంగారాంకు భార్య, కొడుకు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గంగారాం కమాండెంట్‌గా 17వ పోలీస్ బెటాలియన్‌కు రాకముందు తెలంగాణ సచివాలయంలో సీఎస్ఓగా పని చేశారు. ఆయన మృతితో బెటాలియన్‌తోపాటు పోలీస్‌శాఖలో విషాదం నెలకొంది. కమాండెంట్ గంగారాం భౌతిక కాయానికి



జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఏఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖరరెడ్డి, 1వ బెటాలియన్ కమాండెంట్ మురళీకృష్ణ, 3వ బెటాలియన్ కామండెంట్ జమీల్ ఫాష, 17వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ సాంబశివరావు, రాందాస్, బెటాలియన్ అధికారులు, సిబ్బంది గంగారం మృతదేహానికి నివాళులు అర్పించారు.

కేటీఆర్ సంతాపం..

సిరిసిల్ల బెటాలియన్ కమాండెంట్ తోట గంగారాం మృతి పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. పోలీసుశాఖకు ఉన్నతంగా సేవలందిస్తున్న గంగారాం ప్రమాదవశాత్తు లిఫ్ట ప్రమాదంలో మరణించడం బాధాకరమన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# జైపూర్‌లో మరో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా జైపూర్‌లో ప్రస్తుతం ఉన్న 1,200 మెగావాట్ల థర్మల్ విద్యుత్కేంద్రాల ప్రాంగణంలోనే మరో 800 మెగావాట్ల సామర్థ్యంతో అల్ట్రా సూపర్ క్రిటికల్ ప్లాంట్ నిర్మాణానికి ముందడుగు పడింది. దీనికోసం సింగరేణి యాజమాన్యం బీహెచ్‌ఈఎల్‌తో మంగళవారం ఒప్పందం చేసుకుంది. ఈ ప్లాంట్ నిర్మాణం పూర్తయ్యి, ఉత్పత్తి ప్రారంభమైతే సంవత్సరానికి దాదాపు రూ.300 కోట్ల లాభాలు వస్తాయని సింగరేణి సంస్థ అంచనా వేసింది. అయితే నూతన ప్లాంటును 48 నెలల్లో పూర్తిచేయాలని ఒప్పందంలో షరతు విధించారు. దీనికి బీహెచ్‌ఈఎల్ అంగీకరించింది. దీనిప్రకారం బాయిలర్లు, టర్బైన్లు, జనరేటర్లు (బీటీజీ) సహా అన్ని రకాల సివిల్ నిర్మాణాలను కూడా పూర్తి షెడ్యూల్ ప్రకారం పూర్తిచేయాల్సి ఉంటుంది. అయితే ఈ ప్లాంటుకు సంబంధించి టెండర్ల ప్రక్రియ ఇప్పటికే పూర్తయ్యింది. మంగళవారం సింగరేణి కాలరీస్ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీఎమ్‌డీ ఎన్ బలరాం, బీహెచ్‌ఈఎల్ జనరల్ మేనేజర్ హెడ్ పార్థసారథి దాస్ పరస్పరం ఒప్పందాలపై సంతకాలు చేశారు. సింగరేణి డైరెక్టర్లు డీ సత్యనారాయణరావు, ఎల్‌వీ సూర్యనారాయణ, కే వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) ఎస్‌డీఎమ్ సుభానీ, బీహెచ్‌ఈఎల్ జనరల్ మేనేజర్ జోగేష్ గులాటి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎమ్‌డీ ఎన్ బలరాం మాట్లాడుతూ ఒప్పందంలో గరిష్టంగా 48 నెలల్లో విద్యుత్‌ప్లాంట్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఉన్నా, 40 నెలల్లోనే లక్ష్యాలు సాధించి, ఉత్పత్తిని ప్రారంభించేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఏప్రిల్ 1 నుంచి పనులు ప్రారంభించాలన్నారు. నిర్మాణ స్థలంలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయనీ, వాటిని వినియోగించి, పనులు వేగవంతం చేయాలని చెప్పారు. బీహెచ్‌ఈఎల్ జీఎం అండ్ హెడ్ పార్థసారథి దాస్ మాట్లాడుతూ సింగరేణి పవర్ ప్లాంట్‌ను అతి ప్రాధాన్య ప్రాజెక్టుగా తమ బోర్డు నిర్ణయించిందని చెప్పారు. ఈ నేపథ్యంలో పనులను వెంటనే ప్రారంభిస్తామన్నారు. గతంలో చేపట్టిన 1200



మెగావాట్ల ప్రాజెక్టులో ఎదురైన సమస్యలను ముందే అధిగమించేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. 2016లో జైపూర్‌లో సింగరేణి నిర్మించిన 1,200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం సమర్థవంతంగా పనిచేస్తుంది. దీనివల్ల సంస్థకు ఏటా రూ.450 కోట్ల లాభాలు వస్తున్నాయి. ఈ ప్లాంటు ఇప్పటి వరకు దాదాపు 70 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను రాష్ట్ర అవసరాలకు అందించింది. అత్యధిక ప్లాంట్ లోడ్ ప్యాక్టర్ (పీఎల్ఎఫ్)ను సాధిస్తుంది. ఈ ప్లాంటు సమర్థవంతంగా పనిచేస్తుండటంతో, ఇదే ప్రాంగణంలో మరో 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్కేంద్రాన్ని నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఇది పూర్తయితే ఏడాదికి దాదాపు రూ.300 కోట్ల లాభాలు వస్తాయని అంచనా వేశారు.

# గ్రూప్-2 టాపర్ ఎన్‌వి హరవర్ధన్

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: గ్రూప్-2 రాతపరీక్షలకు సంబంధించిన జనరల్ ర్యాంకింగ్ జాబితా (జీఆర్ఎల్)ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) మంగళవారం విడుదల చేసింది. గ్రూప్-2లో 447.088 మార్కులతో నారు వెంకట హరవర్ధన్ అగ్రస్థానంలో నిలిచారు. 444.754 మార్కులతో వడ్లకొండ సచిన్ రెండోస్థానంలో ఉన్నారు. 439.344 మార్కులను సాధించి బి మనోహర్‌రావు మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. మహిళల్లో 408.713 మార్కులను సాధించి ప్రథమ స్థానంలో ఉన్నారు. తొలి 500 ర్యాంకుల్లో మహిళలు 48 మంది ఉన్నారు. కొన్ని కేటగిరీల్లో 360, 370 ఆపైన మార్కులు వచ్చిన అభ్యర్థులు ఆయా రిజర్వేషన్, జోన్లలో ఉద్యోగాలు పొందే అవకాశమున్నది. మంగళవారం టీజీపీఎస్సీ పాలకమండలి సమావేశాన్ని చైర్మెన్ బుర్రా వెంకటేశం అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం టీజీపీఎస్సీ కార్యదర్శి ఈ నవీన్ నికోలస్ ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో 18 శాఖల్లో 783 పోస్టుల భర్తీకి 2022, డిసెంబర్ 29న గ్రూప్-2 నోటిఫికేషన్‌ను టీజీపీఎస్సీ విడుదల



చేసిన విషయం తెలిసిందే. గ్రూప్-2 పోస్టులకు 5,51,855 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని వివరించారు. వారి కోసం గతేడాది డిసెంబర్ 15, 16 తేదీల్లో 33 జిల్లాల్లో రాతపరీక్షలను నిర్వహించామని తెలిపారు. వారిలో 2,49,964 మంది అభ్యర్థులు అన్ని పేపర్లకూ హాజరయ్యారని పేర్కొన్నారు. వారిలో 2,36,649 మంది అభ్యర్థులు జనరల్ ర్యాంకింగ్ జాబితా (జీఆర్ఎల్)కు అర్హత సాధించారని వివరించారు. అభ్యర్థుల ఓఎంఆర్ పత్రాలను సంబంధిత అభ్యర్థుల లాగిన్‌లో అందుబాటులో ఉంచామని తెలిపారు.

# పోసాని కృష్ణమురళికి కర్నూలు కోర్టు బెయిల్ మంజూరు

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: ప్రముఖ సినీ నటుడు పోసాని కృష్ణమురళికి కర్నూలు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. కర్నూలు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. పోసాని బెయిల్ పిటిషన్‌పై ఐదు రోజుల పాటు కోర్టులో వాదనలు జరిగాయి. రూ. 20 వేల పూచీకత్తు, ఇద్దరు జామీనుతో కోర్టు బెయిల్ ఇచ్చింది. భవానీపురం కేసులోనూ విజయవాడ కోర్టు పోసానికి బెయిల్ మంజూరు చేసింది. పోసాని రేపు జైలు నుండి విడుదలయ్యే అవకాశముంది. ఆయన ప్రస్తుతం కర్నూలు జైలులో ఉన్నారు. నిన్న నరసారావుపేట జిల్లా కోర్టు కూడా ఆయనకు బెయిల్ ఇచ్చింది.

# మూడు కోట్ల 97 లక్షల రూపాయలతో అదనపు గదుల నిర్మాణానికి నిధుల మంజూరు..

## తన చేతుల మీదుగా శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రామారావు పటేల్....



డిగ్రీ కాలేజీ అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రామారావు పటేల్



అదనపు గదులకు శంకుస్థాపన చేసిన తదనంతరం మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్ జిల్లా బైంసా మార్చ్ 11అమృత్ తెలంగాణ విద్యాభివృద్ధి ద్యేయంగా ముందుకు సాగుతానని, నియోజకవర్గం విద్యారంగంలో మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. మంగళవారం బైంసాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ నిధులు ఉషా పథకం కింద మూడు కోట్ల 97 లక్షల రూపాయలతో నిర్మించనున్న అదనపు గదుల నిర్మాణానికి ఆయన భూమి పూజ చేసిన సందర్భంగా మాట్లాడారు. కళాశాల అభివృద్ధికి మొత్తం ఐదు కోట్ల రూపాయల నిధులు మంజూరు కావడం జరిగిందని, మిగతా నిధులను కళాశాలలో కంప్యూటర్ లు, ఇతరత్రా పనుల కోసం వెచ్చిస్తామన్నారు. కళాశాల అభివృద్ధి కోసం ప్రిన్సిపల్ అధ్యాపకులు పనిచేస్తున్న తీరును ఆయన అభినందించారు. విద్యార్థులు లక్ష్యసాధన తో ముందుకు సాగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కళాశాల అధ్యాపక బృందం ఘనంగా స్వాగతించి, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కే. బుచ్చయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ బి గంగాధర్ , డాక్టర్ నగేష్ తో పాటు పట్టణ మండల బిజెపి నాయకులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ఎంపీ ఎమ్మెల్యేలు అబద్ధం ఆడటం కంటే, రాజీనామా చేయడమే ఉత్తమం జోగు రామన్న ఫైర్




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి జోగు రామన్న

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ . సిసిఐ పరిశ్రమను తుక్కు కింద అమ్మేయడాన్ని టెండర్లు ప్రకటించగా విషయాన్ని బయట పెట్టడంతో స్థానిక ఎంపీ ఎమ్మెల్యే అబద్ధాలు మాట్లాడటం జరుగుతుందని,అలాగే కేంద్ర,రాష్ట్ర పనులపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉంది అని.. జోగు రామన్న అన్నారు.సీసీఐ సిమెంట్ ఫ్యాక్టరీ, ఎయిర్పోర్ట్ విషయంలో ఎంపీ నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారనీ. ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఆఫీసులో మీడియాతో మాట్లాడారు. ఎయిర్పోర్ట్ విషయంలో ఎంపీ వ్యాఖ్యలను ఖండించారు. ఎంపీ వ్యాఖ్యలు నిజమైతే తన స్వగ్రామమైన జాతరలోని శివాలయంలో ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు... బీఆర్ఎస్ పై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించమన్నారు. జోగు రామన్న ప్రజా అభిప్రాయాలకు అనుగుణంగా అభివృద్ధి చేశానే తప్ప...

మోసపూరిత మాటలు చెప్పలేదని గుర్తు చేశారు....స్థానిక ఎంపీ ఎమ్మెల్యేలు ఆదిలాబాద్ లో ఏర్పాటు చేసే పరిశ్రమల విషయంలో యువతతో పాటు లను ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు...

# గ్రామీణ రోడ్లపై ప్రత్యేక దృష్టి. పెట్టిన ఎమ్మెల్యే ..

## 7 కోట్ల 68లక్షల రూపాయలతో రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే......



రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



రోడ్డు పనులు ప్రారంభించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నిర్మల్ జిల్లా ముధోల్ మార్చ్ 11 అమృత తెలంగాణ ముధోల్ నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. మంగళవారం కుబీర్ మండలంలోని దొడర్న నుండి మహారాష్ట్ర బోర్డర్ వాసి వరకు 7కోట్ల 68 లక్షల రూపాయల ఎస్టీ ఎస్ డి ఎఫ్ నిధులతో రహదారి నిర్మాణానికి భూమి పూజ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తండా మూడు నాలుగు ఐదులను కలుపుకొని ఏడున్నర కిలోమీటర్ల రోడ్డు ఉంటుందన్నారు. రోడ్లు బాగుపడితేనే అభివృద్ధి జరుగుతుందని, గ్రామస్తులు చెప్పిన సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానన్నారు. దొడర్న చెరువు, రోడ్లు, తాగునీటి సమస్య పరిష్కారానికి నిధులు మంజూరు చేయించనున్నట్లు చెప్పారు. తరచూ ఎన్నికల కోడ్ వస్తున్న మూలంగా అభివృద్ధికి ఆటంకం కలిగిన మాట వాస్తవమేనన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లు బొయిడి విఠల్,నగేష్, నాయకులు రాథోడ్ శంకర్, సంప్లీ రమేష్, పైడిపెల్లి గంగాధర్, బిజెపి మండల అధ్యక్షులు యేశాల దత్తాత్రి తో పాటు పలువురు ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అఖిల్ మహాజన్ ను స్థానిక డిపిఓ కార్యాలయంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఎస్పీని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఎస్పీని కలిసిన ఎమ్మెల్యే పాయల శంకర్ పక్కన ఉష్కం రఘుపతి బిజెపి నాయకులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ నూతన ఆదిలాబాద్ జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అఖిల్ మహాజన్ ను స్థానిక డిపిఓ కార్యాలయంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పలు అంశాలపై వారు చర్చించారు. పోలీస్ శాఖకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట బిజేపీ నాయకులు

ఆకుల ప్రవీణ్ లాలా మున్నా జోగు రవి.రఘుపతి . రాజేష్. మహేందర్. భీమ్సేన్ రెడ్డి. రత్నాకర్ రెడ్డి సూర్య కిరణ్. అశోక్ రెడ్డి. తదితరులు ఉన్నారు

# మహిళా చైతన్యంతోనే ఆర్థిక అభివృద్ధి : శాసనసభ్యుడు పాయల్ శంకర్




సమావేశంలో మాట్లాడుతున్న శాసనసభ్యులు పాయల్ శంకర్



సమావేశానికి మహిళా దినోత్సవ సందర్భంగా హాజరైన మహిళలు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : మహిళా చైతన్యంతోనే ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు మహిళా దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడారు రాజకీయంగా మహిళలు ఎదగాలని ఆలోచనతోనే కేంద్ర ప్రభుత్వము 50 శాతం రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టారని ఆయన అన్నారు గ్రామీణ స్థాయి నుంచి ఎమ్మెల్యే ఎంపీ వరకు రాజకీయాల్లో మహిళలు రాణించాలని ఆయన కోరారు మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలని ఆలోచనతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయి సోలార్ తో విద్యుత్ ఉత్పత్తి చేసేలా రాయితీపై సోలార్ ప్లాంట్లు మంజూరు చేస్తున్నారని ఆయన అన్నారు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆశించారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ తదితర అధికారులు పాల్గొన్నారు

# వేసవిలో రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.



పంట పొలాల్లో జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ మంగళవారం కడెం మండలం కొత్తమద్దిపడగ గ్రామ శివారు పంట పొలాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేసిన పంటలకు సంబంధించి వివరాలను రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రైతులు సాగు చేసిన పంటలకు కడెం ప్రాజెక్టు సదర్మాట్ కాలువ ద్వారా చివరి ఆయకట్టు వరకు అవసరమైన మేరకు నీటిని అందిస్తామని తెలిపారు. సాగునీటి విషయంలో రైతులు ఎవరు ఆందోళన చెందనవసరం లేదన్నారు. ప్రతి పంట పొలానికి ఏప్రిల్ చివరినాటికీ సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, నీటిపారుదల శాఖ ఈఈ విట్టల్, తహసిల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో అరుణ, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య..

వేములవాడ :అమృత్ తెలంగాణ: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించడం లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..మంగళవారం వేములవాడ పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఆర్ బి ఎస్ కే వారి ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని కంటి అద్దాలను ప్రభుత్వ విప్ పంపిణీ చేసిన చేశారు.. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పెద విద్యార్థికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.రాష్ట్రంలో ఇప్పటికే 55 ఇంటిగ్రేటెడ్ నిర్మాణం కోసం 200 కొట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు.రాష్ట్రంలోని ఎస్సి, ఎస్టీ, బీసీ విద్యార్థులకు సైతం ఇంటర్నేషనల్ స్థాయిలో విద్య అందిస్తున్నామన్నారు.మన ప్రాంతలో రుద్రంగి మండల కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.గత పదేళ్లుగా నిర్లక్ష్యంగా మారిన విద్యలో మార్పు తీసుకువచ్చి, పెద విద్యార్థులకు మంచి విద్యను అందించడమే లక్ష్యంగా ప్రజా



ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగి తల్లిదండ్రుల ఆశాయలను నెరవేర్చాలన్నారు.

# పోటీ పరీక్షల ఫలితాలు విడుదల చేయవద్దు

తంగళ్ళపల్లి : అమృత్ తెలంగాణ: తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోటీ పరీక్షల ఫలితాలను విడుదల చేయవద్దని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సావన పెల్లి బాలయ్య అన్నారు.మండల కేంద్రంలోనీ తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా మంగళవారం ఎమ్మార్పీఎస్ నాయకులు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ%ె%ఎస్సీ వర్గీరణకు చట్టం వచ్చేంత వరకు గ్రూప్-1,గ్రూప్ 2, ఇతర పోటీ పరీక్షల ఫలితాల ప్రకటన నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో ప్రధాన కార్యదర్శి అవునురి రమేష్, గౌరవ అధ్యక్షులు మల్యాల లచ్చన్న,



మండల కార్యదర్శి కొమ్మెట దేవయ్య, మహంకాళి రవి, సినియర్ నాయకులు మునిగే శంకర్, మల్లరపు నరేష్ , రాజశేఖర్ వెంకటేష్ పాల్గొన్నారు.

## వార్షిక తనిఖీల్లో భాగంగా ఈరోజు నిర్మల్ సబ్ డివిజనల్ ఆఫీసు మరియు నిర్మల్ గ్రామీణ పోలీస్ స్టేషన్ రికార్డ్స్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్.

### ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వహించాలి
### క్రైమ్ రేటు తగ్గించే విధంగా సమన్వయంతో విధులు నిర్వహించాలి
### ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలి





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : జిల్లా ఎస్పీ మొదట పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి అనంతరం పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసరప్రాంతాల పరిశీలించారు. 5S ఇంప్లిమెంటేషన్ ని పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని, 5 S ఇంప్లిమెంటేషన్ అమలు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో ఉన్న రికార్డులను తనిఖీ చేశారు. నామినల్ రోల్స్ ను పరిశీలించి HRMS తనిఖీ చేసి హెచ్ఆర్ఎంఎస్ లో నియుక్తం చేసిన డ్యూటీల ప్రకారం పట్టిక ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏ తరహా కేసులు ఎక్కువ నమోదవుతున్నాయి అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ..... విధినిర్వహణలో అధికారులు సిబ్బంది పోటీపడి విధులు నిర్వహించాలని అంకిత భావంతో విధులు నిర్వహించే వారికి రివార్డులు అవార్డులు ప్రతినెలా ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. మరియు సిబ్బంది ఇచ్చిన బాధ్యతల పరంగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క వివరాలు, వారు నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ఫిర్యాది దారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకుని తక్షణ సేవలు అందించాలన్నారు. రౌడీలు, కేడీలు, సస్పెక్ట్స్ మరియు సంఘ విద్రోహ శక్తులపై నిరంతరం నిఘా ఉంచి, వారి కదలికలను గమనించాలని, చెడు ప్రవర్తన కలిగిన వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. ప్రజల రక్షణ గురించి ఎల్లవేళలా అందుబాటులో ఉంది మెరుగైన సేవలు అందించాలన్నారు, సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందరికీ తెలిసి ఉండాలన్నారు. అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి క్రైమ్ రేటు తగ్గించాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇంస్టిగేషన్ ఉండాలని కేసులలో శిక్షణ శాతం పెంచాలని సూచించారు.

అధికారులు సిబ్బంది ప్రొయాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని. పోలీస్ అధికారులకు సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉంటే హెచ్ఆర్ఎంఎస్ గ్రీవెన్స్ సెల్ ద్వారా పంపించాలని సూచించారు. అనంతరం సబ్ డివిజన్ ఆఫీసు యొక్క రికార్డ్స్ కూడా పరిశీలించటం జరిగింది, గ్రేవ్ కేసుల వివరాలు, pocso కేసుల వివరాలు వాటి రికార్డ్స్ పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పి పోలీస్ అధికారులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజేష్ మీన ఐపిఎస్, నిర్మల్ రూరల్ సర్కిల్ ఇనస్పెక్టర్ కృష్ణ, ఎస్ఐ లింబాద్రీ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలు మహిళల ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.





హాజరైన మహిళలు

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ :మంగళవారం కొండాపూర్ సమీపంలోని నిర్మల్ స్పోర్ట్స్ అకాడమీలో జిల్లా యువజన సర్వీసులు, క్రిడల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన మహిళల ప్రత్యేక క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంచే గొప్ప సాధనంగా నిలుస్తాయని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. విజయం సాధించినవారు విజయాన్ని మరింత ప్రేరణగా తీసుకుని ముందుకు సాగాలని, అలాగే ఇతర క్రీడాకారులు తమ నైపుణ్యాలను మెరుగుపరచుకునేందుకు ఈ అనుభవాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాలలో ప్రగతి సాధిస్తున్నారన్నారు. మహిళల క్రీడా ప్రోత్సాహానికి జిల్లాలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన మహిళలకు కలెక్టర్ బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్న కళ్యాణి, జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, మహిళ ఉద్యోగులు, నిర్మల్ స్పోర్ట్స్ అకాడమీ ఫౌండర్స్ నందకుమార్, పోతన్న, కిషోర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.





సమావేశంలో హాజరైన అధికారులు

మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఎల్ఆర్ఎస్ (లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) దరఖాస్తుల పరిష్కారంపై పంచాయతీ, మున్సిపల్ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్నవారు ఈ నెల 31వ తేదీలోపు పూర్తి ఫీజు చెల్లిస్తేనే 25 శాతం రాయితీ వర్తిస్తుందని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 46వేల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే అధికారులకు దరఖాస్తుల పరిష్కారం పై అవగాహన, శిక్షణలు అందించడం జరిగిందని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎల్ ఆర్ ఎస్ ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, లోకల్ టీవీ ఛానల్ లలో ప్రచారం నిర్వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో టాం టాం నిర్వహించాలని సూచించారు. దరఖాస్తుల పరిష్కారం పై రోజువారి రిపోర్టులను అందజేయాలన్నారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన జరిగి, ప్రజలకు లబ్ధి చేకూరేలా చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, రాజేష్ కుమార్, ఎంపీఓ లు, పంచాయతీ కార్యదర్శులు, టౌన్ ప్లానింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ చేసిన ఎస్ఐ..



అమృత్ తెలంగాణ:ముధోల్ మండలంలోని తరోడ – చించాల గ్రామంల మధ్య మంగళవారం సాయంత్రం ముధోల్ ఎస్సై సంజీవ్ ఆద్వర్యంలో పోలీసులు వాహనాలను ముమ్మరంగా తనఖీచేశారు. వాహనదారులు సంబంధిత వాహన పత్రలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసే వదిలిపెట్టారు. ప్రతి ఒక్కరు ట్రాపిక్ నిబంధనలను పాటిస్తూ, సంబంధిత పత్రాలు కలిగి ఉండాలని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో ట్రైనిఎస్సై శ్రావణి, పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## జిల్లా కలెక్టరు గారి చేతుల మీదుగా LRS దరఖాస్తుదారునికి proceeding కాపీ అందజేత



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మంగళవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా క్యాంప్ కార్యాలయం లో LRS దరఖాస్తుదారునికి proceeding కాపీ అందజేయడం జరిగింది. 25% రాయితీ తో ప్రభుత్వ0 ఇచ్చిన ఈ సదవకాశాన్ని వినియోగించుకోవడం జరిగిందనీ, మిగితా LRS దరఖాస్తుదారులు ఈ నెల 31 తేది లోగా రుసుము చెల్లించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని జిల్లా కలెక్టర్ తెలిపినారు.

## పట్టణంలోని ట్రాఫిక్ సమస్య దృష్ట్యా చిరు వ్యాపారులతో మంగళవారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ పట్టణంలోని ట్రాఫిక్ సమస్య దృష్ట్యా చిరు వ్యాపారులతో మంగళవారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ సమస్యను నిర్మూలించడానికి సంబందించిన విషయాలను చర్చించడం జరిగింది. అందులో భాగంగా ప్రత్యామ్నాయ మార్గాలను కూడా వివరించడం జరిగింది. ఈ సమావేశంలో ఆర్డీఓ వినోద్ కుమార్, డిఎస్పీ జీవన్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ రాజు, ఇతర అధికారులు, వీధి వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.


## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నాయకులతో సీతక్క సమావేశం




మంత్రి సీతక్కతో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : హాజరైన మాజీ ఎంపీ సోయం బాపూరావఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులతో మంత్రి సీతక్క సమావేశమయ్యారు. హైదరాబాద్ లోని మంత్రి సీతక్క క్యాంపు కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో మాజీ ఎంపీ సోయం బాపూరావు తో పాటు ఎమ్మెల్లేలు , పార్టీ సీనియర్ నాయకులు నియోజవర్గాల ఇంచార్జ్ లు పాల్గొన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ పార్టీని అన్ని నియోజవర్గాల్లో పటిష్టం చెయ్యాలని, ప్రజా ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లని సూచించారు. ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, అన్ని వర్గాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. అనంతరం మాజీ ఎంపీ సోయం బాపూరావు మాట్లాడుతూ వచ్చే గ్రామస్థాయి, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ గెలుపుకు ఇప్పటినుంచే ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. దింతో మంత్రి సీతక్క మాజీ ఎంపీ సోయం బాపూరావు ను అభినందించి పార్టీ గెలుపే లక్ష్యంగా పని చెయ్యాలని సూచించారు. సమావేశంలో మాజీ ఎంపీ సోయం బాపూరావు తో పాటు ఎమ్మెల్సీ దండే విట్టల్, ఖానాపూర్ ఎమ్మెల్లే వెడ్మ బొజ్జు పటేల్, మంచిర్యాల ఎమ్మెల్లే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు , సత్తు మల్లేష్, పార్టీ సీనియర్ నాయకులు వేణుగోపాల్ చారి, ఆదిలాబాద్ పార్లెమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణ, మాజీ ఎమ్మెలేలు విట్టల్ రెడ్డి, రేఖ నాయక్, నిర్మల్ ఇంచార్జ్ శ్రీహరి రావు, బోథ్ అసెంబ్లీ ఇంచార్జ్ ఆడే గజేందర్, ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు సమాచారం లేకుండా విద్యుత్ కలెక్షన్ కట్ చేయడం సరైన పద్ధతి కాదు పవర్ కట్ పైదళిత సంఘాల ఫైర్





కాకినాడ జిల్లా పిఠాపురం అమృత్ తెలంగాణ: మార్చ్ 11. నిరుపేద విద్యుత్తు వినియోగదారులకు 200 యూనిట్ల వరకుఫ్రీ అని నాడైనా ,నేడైనాదళితులకు సబ్సిడీ పాలసీని పెట్టిప్రభుత్వలే కొంత కాలం ఎరవేసిపేరుకుపోయిన సబ్సిడీ అసలు బిల్లు 10000వేలు20000వేలు అయ్యే సరికి బిల్లు చెలించాలని ఒత్తుకు తెచ్చేది ప్రభుత్వం ప్రభుత్వ అధికారులేలేదంటే సర్వీస్ నిలిపివేయడం అధికారులే నిరుపేదల పై ఈ కరెంట్ ఈకొరడావిసరడం సమంజసం కాదని మంగళవారం దళిత సంఘాలు ఆధ్వర్యంలో స్థానిక కరెంట్ సబ్ స్టేషన్ సిబ్బంది కి సమస్యలు తో కూడిన మెమోరండన్ ఇవ్వడం జరిగింది ఆనంతరం సబ్ స్టేషన్ ఎదురుగా ధర్నా నిర్వహించారు దళిత సంఘాలు నాయకులు మీడియాతో మాట్లాడుతూ గతప్రభుత్వంలో జరుగుతున్న తప్పులే కూటమి ప్రభుత్వం జరుగుతున్నాయని కరెంట్ చార్జీలు విషయంలో ఎన్నికలహామినొక్కి వక్కాణించి చెప్పిన మాటలు అధికారం చేపట్టాక మరిచిపోవడం దారుణమని ఎన్నికల హామి విరోధం గా జరుగుతున్నందువలనే ఈరోజు 200వందల కరెంటు చార్జీలు చెల్లింపు చేయక సబ్సిడీ వేయక సంబంధిత అధికారు దళితపేటలో వినియోగదారుల విద్యుత్ కనెక్షన్లు కట్ చేస్తున్నారని మండిపట్టాడు సబ్సిడీ అని ప్రకటించడం వలనే వినుయోదాలు కట్టలేదని ఆ మొత్తాన్ని ఇప్పుడు ఒక్క సారిగా చెలించమంటే చెల్లించలేని బాధితులకు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా కనెక్షన్ కట్ చేయడం బాధాకరమని మండిపడ్డారు ఈ సమస్య పవన్ కళ్యాణ్ గారు చంద్రబాబు గారు ఆలోచించి ఇస్తానన్న 200యూనిట్లు, దళితులకు సబ్సిడీ సకాలంలో చెల్లించకపోతే తీవ్రంగా స్థాయిలో ఉద్యమం చేపడతామని వారు అన్నారు ఈకార్యక్రమంలోఆంధ్రా మలమహానాడుజిల్లా అధ్యక్షులు, ఖండవల్లి సుబ్బారావు,దళితబహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజాలు నాగేశ్వరరావు మఠ్రి సత్తిబాబు,మేకల సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు

# విజయవంతంగా ముగిసిన పిఠాపురం మండల గ్రామముల ఆవిర్భావ సభ సన్నాహక సమావేశములు.

## ఆవిర్భావ దినోత్సవ పిఠాపురం నియోజకవర్గం సమన్వయకర్త గా మూడు రోజులపాటు 24 గ్రామములను పర్యటించి పార్టీ నాయకులు, శ్రేణులతో మమేకం అయిన విశాఖ జిల్లా చోడవరం జనసేన పార్టీ ఇంచార్జి పి.వి.ఎస్.ఎన్. రాజు

పిఠాపురం.అమృత్ తెలంగాణ: మార్చ్ 11. జనసేన పార్టీ ఆవిర్భావ సభ సందర్భంగా పిఠాపురం నియోజకవర్గం సమన్వయకర్తగా నియమించబడిన చోడవరం జనసేన పార్టీ ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజు తన మూడవరోజు పర్యటనలో భాగంగా చిత్రాడ ,నవకంద్రవాడ,మాధవపురం,బిప్రత్రిపాడు ,భోగాపురం,రాపర్తి, రాయవరం గ్రామాలను పలువురు మండల నాయకులతో కలసి సందర్శించారు. ఈ పర్యటనలో ఆయన పలువురు గ్రామ పార్టీ నాయకులను, సీనియర్ నాయకులను, వీర మహిళలను కలిసి పవన్ కళ్యాణ్ నాయకత్వం మన ప్రాంతానికి ఎంత మేలుచేస్తుందో ముఖ్యంగా పిఠాపురం నియోజవర్గం అభివృద్ధి పథంలో ఎలా దూసుకుపోతుందో వారి ద్వారా తెలుసుకొని పూర్తిస్థాయిలో ఈ సభను విజయవంతం చెయ్యడానికి ప్రజలందరినీ కలిసి వారిని ఈ పండగ మహోత్సవంలో భాగస్వాములు చేయాలని సూచించారు.



# నేడే ఒంగోలు పట్టణంలో కొండపి వైసిపి పార్టీ ఆధ్వర్యంలో యువత పోరు ధర్నా

## అధిక సంఖ్యలో తరలిరావాలని విద్యార్థులకు తల్లిదండ్రులకు సూచన. ధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపు. రాష్ట మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ పిలుపు.





సింగరాయకొండ అమృత్ తెలంగాణ: మార్చ్ 11. ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంలో భాగంగా ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాల పరిధిలో ఉన్న యువత పోరు ధర్నా కార్యక్రమం జిల్లా కేంద్రమైన ఒంగోలు పట్టణంలో ఉదయం 11 గంటలకు స్థానిక కలెక్టర్ కార్యాలయం ముందు భారీ స్థాయిలో విద్యార్థిని విద్యార్థుల తో పాటు వారి వారి తల్లిదండ్రుల ఆధ్వర్యంలో యువత పోరు ధర్నా కార్యక్రమం ఒంగోలు కలెక్టరేట్ వద్ద జరగబోతున్న ఈ ధర్నా కార్యక్రమానికి కొండపి నియోజకవర్గం పరిధిలోని అన్ని గ్రామాల్లో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ ధర్నా యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర మాజీ మంత్రివర్యులు కొండపి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పిఏసి సభ్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ మంగళవారం నాడు సింగరాయకొండ వైసీపీ పార్టీ క్యాంపు కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ ఆదిమూలపు సురేష్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి ఇప్పుడు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థుల కు సంబంధించిన ఫీజు బకాయిలు సకాలంలో అందించడమే కాకుండా వారి వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందని అందుకు యువత మరో అడుగు ముందుకు వేసి విద్యాభ్యాసం పై కుస్తీ పడుతూ తమ తమ కాళ్ళ మీద నిలబడి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్మెంట్ కార్యక్రమం విద్యార్థిని విద్యార్థులకు ఎంతో ఉపయోగపడిందని తల్లిదండ్రులపై ఫీజు భారం పడకుండా అప్పటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ పథకాన్ని ఎంతో గొప్ప విజయం గా భావించి బాల బాలికలకు సంబంధించిన నగదును వారి వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందని అందువల్లనే యువత విద్యాభ్యాసం పై ఎంతో కష్టపడి విద్యతో కుస్తీ పడుతూ ఉన్నత చదువులు చదివి ఎంతో ప్రయోజకులు అయినారని డాక్టర్ ఆదిమూలపు సురేష్ పత్రికా విలేకరుల సమావేశంలో తెలిపారు ఇప్పటి కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటలు హామీలు అధికారం చేపట్టిన తర్వాత కూటమి ప్రభుత్వం ఫీజు రీయంబర్స్మెంట్ నగదును విడుదల చేయకపోవడం బాల బాలికలు విద్యాభ్యాసంపై మోయలేనంత భారం వారి కుటుంబాలపై పడిందని అందువల్లనే ఇప్పుడు బాల బాలికలు ఫీజులు కట్టలేక కుటుంబ పోషణ జరగక విలవిల లాడుతున్నారని డాక్టర్ ఆదిమూలపు సురేష్ కూటమి ప్రభుత్వంపై ఆవేదన వ్యక్తం చేశారు అంతేకాకుండా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలుపరిచే విధానంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని డాక్టర్ ఆదిమూలపు సురేష్ కూటమి ప్రభుత్వంపై ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా యువతకు సంబంధించిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేసి విద్యార్థుల తల్లిదండ్రుల పై భారం పడకుండా ఇచ్చిన మాట ప్రకారమే ఎన్నికల్లో హామీని అమలపరిచి బాల బాలికలను ఆదుకోవాలని డాక్టర్ ఆదిమూలపు సురేష్ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు ఏది ఏమైనాప్పటికీ నేడే అనగా బుధవారం నాడు ప్రకాశం జిల్లా ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ముందు ఉదయం 11 గంటలకు వైసీపీ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ప్రకాశం జిల్లా కొండపి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త రాష్ట్ర మాజీ మంత్రివర్యులు పిఏసి సభ్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఒంగోలు పట్టణంలో యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ ఆదిమూలపు సురేష్ యువతకు మరియు వారి తల్లిదండ్రులకు అలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు వైసీపీ పార్టీ తరపున వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిలకు ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సుల్తాన్ కరీం అభిబు సింగరాయకొండ మండలం ఎంపీపీ కట్ట శోభ రాణి బొట్ల రామారావు యనమల మాధవి చలంచర్ల ప్రభావతి వైసీపీ పార్టీ సీనియర్ నాయకుడు గుప్త మరియు వైసిపి పార్టీ కార్యకర్తలు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# బాలీవుడ్ లో బడా నిర్మాణ సంస్థలో మాళవిక




సినిమా తమిళ నటి మాళవిక మోహనన్ ఇప్పటివరకు తెలుగు సినిమాల్లో నటించింది లేదు. కానీ తెలుగు ఆడియన్స్ ను మాళవిక సుపరిచితురాలే. తమిళ నటి మాళవిక మోహనన్ ఇప్పటివరకు తెలుగు సినిమాల్లో నటించింది లేదు. కానీ తెలుగు ఆడియన్స్ ను మాళవిక సుపరిచితురాలే. మాళవిక నటించిన ఎన్నో డబ్బింగ్ సినిమాలను తెలుగు ఆడియన్స్ ఇప్పటికే చూసేశారు. మాళవిక ఇండస్ట్రీలోకి వచ్చి ఆల్రెడీ పదేళ్లు దాటుతోంది. పదేళ్ల తర్వాత అమ్మడు ఇప్పుడు తెలుగులో సినిమా చేస్తుంది. మారుతి దర్శకత్వంలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ది రాజా సాబ్ సినిమాలో మాళవిక లీడ్ రోల్ లో నటిస్తోంది. రాజా సాబ్ తర్వాత మాళవికకు తెలుగులో మరిన్ని ఛాన్సులు క్యూ కడతాయని అందరూ అంటున్నారు. ఇదిలా ఉంటే మాళవిక గతేడాది యుద్ర అనే సినిమాతో బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. సిద్ధాంత్ చతుర్వేది హీరోగా రూపొందిన ఈ సినిమా అనుకున్న స్థాయిలో ఆడియన్స్ ను మెప్పించలేకపోయింది. ఇదిలా ఉంటే మాళవిక ఇప్పుడు మరో బాలీవుడ్ సినిమాకు సైన్ చేసిందని వార్తలు వినిపిస్తున్నాయి. రొమాంటిక్ కామెడీ జానర్ లో రూపొందనున్న ఓ భారీ ప్రాజెక్టుకు మాళవిక సైన్ చేసినట్టు తెలుస్తోంది. ఓ భారీ నిర్మాణ సంస్థ ఈ సినిమాను నిర్మించనుందని టాక్ వినిపిస్తోంది.

# రవితేజ.. పర్ఫెక్ట్ పండగ ప్లాన్

మాస్ మహారాజా రవితేజ ప్రస్తుతం తన కెరీర్‌ను మళ్లీ ట్రాక్‌లోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాడు. ఇటీవల వరుస అపజయాలతో వెనుకబడ్డ రవితేజ, తన తదుపరి సినిమాలకు చాలా జాగ్రత్తగా స్క్రిప్టులు ఎంపిక చేసుకుంటున్నాడు. మాస్ జాతర అనే హై వోల్టేజ్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌తో త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అయితే, తాజాగా మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఫిలింనగర్‌లో చక్కర్లు కొడుతోంది. రవితేజ కూడా వెంకటేష్ తరహాలో టార్గెట్ సెట్ చేసుకున్నట్లు తెలుస్తోంది.

ఇటీవల వెంకటేష్ – అనిల్ రావిపూడి కాంబినేషన్లో వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఏ రేంజ్ లో హిట్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వెంకీ కెరీర్ లో బిగ్గెస్ట్ గ్రాసర్ గా 300 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టడం విశేషం. ఈ సినిమా సక్సెస్ కావడానికి కాంబినేషన్ ఒక కారణమైతే రిలీజ్ స్లాట్ మరో ముఖ్యమైన రీజన్. ఇక రవితేజ కూడా వచ్చే ఏడాది సంక్రాంతి బరిలోకి దిగబోతున్నాడట. సాధారణంగా సంక్రాంతి టాలీవుడ్‌కు బిగ్గెస్ట్ సీజన్. ప్రతి పెద్ద హీరో తన సినిమాను ఈ పండగ సీజన్‌లో రిలీజ్ చేయాలని చూస్తాడు.

ఇప్పటివరకు ఎన్టీఆర్–ప్రశాంత్ నీల్, చిరంజీవి–అనిల్ రావిపూడి ప్రాజెక్ట్‌లు



ఈ ఫెస్టివల్ సీజన్ కోసం లైన్‌లో ఉన్నాయి. ఇప్పుడు ఈ పోటీకి మాస్ మహారాజా కూడా జాయిన్ అవుతుండటంతో సినిమాపై మరింత ఆసక్తి పెరిగింది. సంక్రాంతి సక్సెస్ రేషియోలో ఉన్న అనిల్ ఈసారి చిరంజీవితో వస్తున్నారు కాబట్టి ఆ సినిమాకు పోటీగా నిలవడం అంత ఈజీ కాదు. అయితే రవితేజ కూడా ఓ ప్లానింగ్ తోనే వస్తున్నాడు. తన కొత్త సినిమాను క్లాస్ మేకర్ కిషోర్ తిరుమల దర్శకత్వంలో చేయబోతున్నాడనే న్యూస్ కన్ఫర్మ్ అయింది. కిషోర్ తిరుమల సినిమాలకు యూత్, ఫ్యామిలీ ఆడియన్స్‌లో మంచి క్రేజ్ ఉంటుంది.

నేను శైలజ, చిత్ర లహరి వంటి ప్రాజెక్ట్స్‌తో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ క్రియేట్ చేసుకున్న దర్శకుడు, రవితేజతో కలిసి ఏ తరహా కథను తీసుకురాబోతున్నాడనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటి వరకు రవితేజ మాస్ యాక్షన్ పాత్రలలోనే ఎక్కువ కనిపించాడు. అయితే, ఈసారి మాత్రం ఫ్యామిలీ, ఎమోషనల్ ఎలిమెంట్స్ కూడా ఉండేలా స్క్రిప్ట్‌ను ప్లాన్ చేసినట్లు సమాచారం. దీంతో ఇది సంక్రాంతికి పర్ఫెక్ట్ సినిమా అవుతుందనే ఆలోచనలో ఉన్నారట.

వెంకటేష్ తరహాలోనే మాస్ రాజా కూడా సంక్రాంతి టైమ్ లో సీజన్ కు తగ్గ కాంటెంట్ తో హిట్టు కొట్టాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ సినిమాను సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నాడు. గతంలో దసరా, రామారావు ఆన్ డ్యూటీ లాంటి సినిమాలను నిర్మించిన ఈ నిర్మాత ఇప్పుడు రవితేజ – కిషోర్ ప్రాజెక్టును కూడా గ్రాండ్ గా నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. మాస్, క్లాస్ మిక్స్‌గా రూపొందనున్న ఈ సినిమా, సంక్రాంతి రిలీజ్ కోసం ముందుగానే ప్లాన్ చేయబడింది.

# ఎప్పుడు ఏ వైపు నుంచి ఫోటో తీస్తారో తెలీదు!


ఇటీవలి ఇంటర్వ్యూలో ఆమె శరీర తత్వం, దాంతో పాటే వచ్చిన ఇమేజ్‌ని మేనేజ్ చేయాల్సిన అవసరం గురించి మాట్లాడింది. బాడీ ఇమేజ్‌తో తన కష్టాల గురించి ఎప్పుడూ ఓపెన్‌గా చెప్పే నటి సోనాక్షి సిన్హా, తన అధిక బరువు గురించి ఎప్పుడూ ఓపెన్ గా మాట్లాడుతుంది. ప్లస్ సైజ్ తనకు ఎప్పుడూ అడ్డంకి కాదని ధైర్యంగా చెబుతుంది. ఇటీవలి ఇంటర్వ్యూలో ఆమె శరీర తత్వం, దాంతో పాటే వచ్చిన ఇమేజ్‌ని మేనేజ్ చేయాల్సిన అవసరం గురించి మాట్లాడింది. దీని కారణంగా పబ్లిక్ లో గోప్యత విషయమై గందరగోళం నెలకొంటుందని, భారతదేశంలో ఈ విషయంపై జాగ్రత్త వహించాలని సోనాక్షి అంది. అలాగే తాను భారతదేశంలో స్విమ్మింగ్‌ను ఎందుకు ఇష్టపడను?అనే విషయాన్ని కూడా మాట్లాడింది. ఈత దుస్తులను ధరించేటప్పుడు.. ముఖ్యంగా పెరిగే వయసులో నేను ఎల్లప్పుడూ స్పృహతో ఉన్నాను. నేను ముంబయిలో లేదా ఈ దేశంలో ఈత కొట్టను.ఎందుకంటే ఎవరైనా రహస్యంగా ఫోటో తీసి ఎప్పుడు ఎక్కడికి పంపుతారో నాకుతెలియదు. ఇది ఇంటర్నెట్‌లో షికార్ చేయడం నాకు ఇష్టం లేదు. నేను భారతదేశం వదిలి



ఎక్కడికైనా వెళ్లినప్పుడుఈతకొడతాను.అనిస్పష్టంగా చెప్పింది. సినిమాఈ భయంవెనక ఏదోఒకకారణం ఉంటుంది.అలాగే నన్ను బరువుతగ్గాలనిఅమ్మఎప్పుడూ చెబుతూ ఉండేదని, కానీదానికి విరుద్ధంగా చేయడానికి ఇష్టపడేదానిని అని కూడా సోనాక్షి తన మొండితనం గురించి చెప్పింది.చిన్న పిల్లలుగా మనస్తత్వాలు అలా ఉంటాయి. కానీ మా అమ్మ నాకు చెప్పడం మానేసిన రోజునే నా బరువు గురించి నేను ఏదైనా చేయాల్సిన అవసరం ఉందని నాకు అనిపించిందని తెలిపింది.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# బికినీ బ్యూటీ సోనాల్ పర్ఫెక్ట్ టోన్డ్ లుక్



బాలయ్య–బోయపాటి కాంబినేషన్ సినిమాల్లో నటించిన ఈ ముంబై బ్యూటీ కెరీర్ లో కొన్ని చెప్పుకోదగ్గ బ్లాక్ బస్టర్లను అందుకుంది సోనాల్ చౌహాన్ పరిచయం అవసరం లేదు. బాలయ్య–బోయపాటి కాంబినేషన్ సినిమాల్లో నటించిన ఈ ముంబై బ్యూటీ కెరీర్ లో కొన్ని చెప్పుకోదగ్గ బ్లాక్ బస్టర్లను అందుకుంది. అయితే సక్సెస్ ఉన్నా ఈ భామకు ఏదీ కలిసి రాలేదు. ప్రభాస్ ఆదిపురుష్ చిత్రంలో అతిథి పాత్రలో కనిపించిన ఈ బ్యూటీ బంగ్లాదేశ్ కి చెందిన ప్రముఖ పంపిణీదారుడు నిర్మిస్తున్న ఓ సైకలాజికల్ థ్రిల్లర్ మూవీలో ఛాన్స్ కల్పించాడు. థర్డ్ పేరుతో ఈ మూవీ డాలీవుడ్ (బంగ్లాదేశ్) లో విడుదల కావాల్సి ఉంది. అయితే దానికి సంబంధించిన సరైన అప్ డేట్ లేదు. సౌత్ లో అన్ని పరిశ్రమలతో సంబంధాలు ఉన్నా, హిందీ పరిశ్రమను సోనాల్ ఎప్పటికీ వదిలిపెట్టదు. తాజాగా సోనాల్ చౌహాన్ షేర్ చేసిన ఫోటోషూట్ ఒకటి అంతర్జాలంలో సునామీ స్పీడ్ తో దూసుకుపోతోంది. సోనాల్ మతిచెడే బికినీ ఫోటోషూట్ లో టోన్డ్ లుక్ తో ఆకట్టుకుంది. తన కళ్లకు అందమైన బ్లాక్ రేబాన్ ని ధరించి మోడ్రన్ టచ్ ఇచ్చింది. బికినీపై మెస్సీ స్లిప్ ఆన్ డ్రెస్ ధరించిన చౌహాన్ రకరకాల భంగిమల్లో ఫోజులిచ్చింది. సోనాల్ స్పెషల్ ఫోటోషూట్ వేగంగా యూత్ లోకి దూసుకెళుతోంది. వరుస ఫోటోషూట్లతో గ్యాప్ లెస్ గా సోనాల్ ప్రయత్నం చూసి, తిరిగి టాలీవుడ్ అవకాశాలు కల్పిస్తుందేమో చూడాలి.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com